# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 47

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

**118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి**

**మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన**

**పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం**

**గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ**

**నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత**

2లో

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు.



# తెలంగాణలో కమలం వికసించేదెలా?

**ఇప్పటికే తదుపరి టార్గెట్ గా ప్రకటించిన అగ్రనాయకత్వం**

- పశ్చిమ బెంగాల్ లో విజయంతో ఉత్సాహంతో ఉన్న శ్రేణులు
- అక్కడి నమూనానే తెలంగాణలోనూ అమలు చేసే అవకాశం
- నాయకత్వ లోపమే పార్టీకి అతిపెద్ద సమస్య
- అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలు అంతంత మాత్రమే

"ఎప్పుడూ ఇతర రాష్ట్రాల్లో గెలిస్తే సంబరాలు చేసుకోవడమేనా? మన రాష్ట్రంలో గెలిచేది ఎప్పుడు?" ఇది తెలంగాణ బీజేపీ నేతలకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వేసిన ప్రశ్న. పశ్చిమబెంగాల్ లో మమతా బెనర్జీ ని ఓడించి బీజేపీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తెలంగాణ నేతలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకోవడంపై ఆయన ఈ ప్రశ్న వేశారు. తెలంగాణలో బీజేపీ పరిస్థితిని చూస్తే రాజాసింగ్ అడిగిన దాంట్లో తప్పేమీ కనిపించదు.



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** చాలా కాలంగా ఆయన ఇలాంటి ప్రశ్నలు వేస్తూనే ఉన్నారు. కానీ, ఆయన ప్రశ్నలకు రాష్ట్ర బీజేపీ నేతలెవరూ సమాధానం చెప్పరు. రాజాసింగ్ కే కాదు.. తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేయాలన్న తపనతో ఉన్న సగటు కార్యకర్తలకు కూడా వారు జవాబివ్వరు. ఎందుకు అంటే.. అధికారంలోకి వచ్చే స్థాయిలో వారు ప్రయత్నం చేయకపోవడమే ఇందుకు కారణమన్న అభిప్రాయాలు చాలా మందిలో ఉన్నాయి. నిజానికి పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు దేశంలో కొత్త చర్చకు తెరలేపాయి. కమలం పార్టీ అగ్రనేతల దృష్టి ఇప్పుడు దక్షిణ భారతం వైపు, ముఖ్యంగా హైదరాబాద్ వేదికగా సాగుతున్న పరిణామాల వైపు మళ్లింది. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఓవైపు, కోల్పోయిన అధికారాన్ని తిరిగి దక్కించుకోవాలనే

- మిగతా 2వ పేజీలో



## సింఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

**జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సిఎం**

**డిజిపి సివి ఆనంద్‌కు ఆదేశాలు జారీ**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు.

2,3లో

## 9న బెంగాల్ కేబినెట్ ప్రమాణం

**సిఎం అభ్యర్థిపై బిజెపిలో సమాలోచనలు**

**ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు**

# కమ్యూనిస్టు పాలన లేని దేశం!



## 50 ఏళ్లలో తొలిసారి

**కేరళలో ఓటమితో నిరసించిన వామపక్ష భావజాలం**

**తొలుత పశ్చిమ బెంగాల్, తరువాత త్రిపుర..**

**ఒక్కో రాష్ట్రం అధికారానికి దూరం**

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** కమ్యూనిస్టు.. ఈ పేరులోనే ఒక వైబ్రేషన్ ఉంది. అణగారిన వర్గాల గొంతుకగా, ప్రజా సమస్యల వారధిగా, ఎర్రజెండా

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

మంత్రి సీతక్క డిమాండ్



# రైతులు ధైర్యం కోల్పోవద్దు..

**ఆత్మహత్యలకు అస్సలు పాల్పడవద్దు**

**కాంగ్రెస్ పాలనలో వేయిమంది రైతులు మృతి**

**వారందరికీ పదిలక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలికావద్దని.. గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతు సోదరులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు

3లో



## జూన్ 1 విడుదల!

- విశాఖ రైల్వే జోన్ కు గెజిట్ నోటిఫికేషన్
- మొదలుకానున్న కార్యకలాపాలు
- ఉత్తరాంధ్ర ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీకి గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ కేటాయిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 1 నుంచి రైల్వే జోన్

2లో

# మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

- ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి
- ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి
- కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్--2 సమగ్ర ప్రణాళికను రూపొందించి ఇప్పటికే డీపీఆర్‌ను సమర్పించినట్లు తెలిపారు.





## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

**విధులకు ఏళ్లుగా గైర్హాజరు**

**51 మందిపై వేటు వేసిన ప్రభుత్వం**

**క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించేది లేదన్న మంత్రి సత్యకుమార్**

3లో

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర




# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# జూన్ 1 విడుదల!

కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని స్పష్టం చేసింది. విభజన హామీల్లో భాగంగా ఇప్పటికే విశాఖ కేంద్రంగా దక్షిణ మధ్య కోస్తా రైల్వే జోన్ కేటాయిస్తూ అధికారిక అనుమతులు ఇచ్చింది. మరోవైపు రైల్వే జోన్ భవనాలకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన కూడా చేశారు. ఇప్పుడు ఏకంగా గెజిట్ నోటిఫికేషన్ జారీతో విశాఖ జోన్ కార్యకలాపాలు మొదలు అవుతాయి. నిజంగా ఇది ఉత్తరాంధ్ర ప్రజలకు గుడ్ న్యూస్. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పరిణామం ఇది.

**విభజన హామీగా..**

2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పట్లోనే ప్రత్యేక రైల్వే జోన్ కేటాయిస్తామని విభజన హామీల్లో పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే తోపాటు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ల పరిధిలో ఎక్కువగా ఏపీ ఉండేది. అయితే విభజన హామీల్లో భాగంగా విశాఖ కేంద్రంగా సౌత్ సెంట్రల్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. 2019 ఫిబ్రవరిలో ప్రత్యేక రైల్వే జోన్ కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే రైల్వే జోన్ కు భూముల కేటాయింపులో చాలా జాప్యం జరిగింది. దీంతో రైల్వే జోన్ అంశం అనేది మరుగున పడిపోయింది. దాని గురించి పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు.

**కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత..**

2024 ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే జోన్ అంశంలో కదలిక వచ్చింది. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు చేశారు. దీంతో విశాఖ కేంద్రంగా దక్షిణ మధ్య కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. పాలనాపరమైన అనుమతులు కూడా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వపరంగా రైల్వే జోన్ కు విశాఖలో భూముల కేటాయింపు కూడా పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోడీ కొత్త భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. ఇంకోవైపు రైల్వే జోన్ కార్యకలాపాలకు వీలుగా తాత్కాలిక భవనాలను కూడా ఎంపిక చేశారు. ఈ తరుణంలో రైల్వే జోన్ కార్యకలాపాలు అధికారికంగా జూన్ 1 నుంచి ప్రారంభించే వీలుగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది.

లి కొత్త జోన్ పరిధిలోకి డివిజన్లు..

విశాఖ రైల్వే జోన్ పరిధిలో విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లు కలిపారు. మరోవైపు వాల్తేరు డివిజన్ ను రద్దు చేశారు. కొత్తగా విశాఖ డివిజన్ ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు వాల్తేరు లో కొనసాగుతున్న కొన్ని ప్రాంతాలను విజయవాడ డివిజన్లో చేర్చారు. మిగతా ప్రాంతాలతో విశాఖ డివిజన్ ను ఏర్పాటు చేశారు. మరోవైపు ఈస్ట్ కోస్ట్ జోన్ పరిధిలోని కొన్ని ప్రాంతాలను తీసుకొచ్చి విశాఖ డివిజన్లో కలిపారు. అలాగే వాల్తేర్ డివిజన్లో అప్పట్లో ఉన్న కొన్ని ప్రాంతాలను రాయగడ కేంద్రంగా ఏర్పడిన కొత్త డివిజన్ పరిధిలో చేర్చారు. విశాఖ రైల్వే జోన్ తో కొత్త రైల్వే సర్వీసులు, నూతన నియామకాలు.. ఇలా అన్ని ప్రక్రియలు ప్రారంభం కానున్నాయి. ఉత్తరాంధ్ర ప్రజలకు రవాణా భారం మరింత తగ్గనుంది. రైల్వే శాఖ పరంగా సేవలు మెరుగుపడనున్నాయి.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్-1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా విధుల్లో చేరని పక్షంలో వీరిని కూడా విధుల నుంచి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలతో ఇప్పటికే 11 మంది వైద్యులు తిరిగి విధుల్లో చేరారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. . త్వరలోనే మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా ఇటువంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విధులకు గైర్హాజరైన వారిలో కాకుండా, మరో 33 మంది వైద్యులకు ప్రభుత్వం ఛార్జిమెమోలు జారీ చేసింది. వైద్య సేవలకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణలో కమలం వికసించేదెలా?

ప్రయత్నాల్లో ఉన్న బీఆర్ఎస్ మరోవైపు నువ్వా? నేనా? అంటూ సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న వేళ.. బీజేపీ తమ తదుపరి కార్యక్షేత్రంగా తెలంగాణను ఎంచుకోవడం ఆసక్తి రేపుతోంది. బెంగాల్ లో తొలిసారి పాగా వేసిన నేపథ్యంలో ఇక తమ తదుపరి లక్ష్యం తెలంగాణే అని బీజేపీ అధికారికంగా ప్రకటించింది. బెంగాల్ తరహా వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేయాలని, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర నాయకత్వానికి అగ్రనాయకత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దక్షిణాదిలో కర్ణాటక తర్వాత పటిష్టమైన పట్టు సాధించేందుకు తెలంగాణను సరైన వేదికగా కమలం పార్టీ భావిస్తోంది. రాష్ట్రంలో ఆ పార్టీకి క్యాడర్ పరంగా కూడా ఎంతో బలం ఉన్నా.. నాయకత్వ స్థాయిలో కొన్ని లోపాలు ఉన్నాయి. ఈ విషయం పార్టీ అంతర్గత విశ్లేషణలో కూడా వెల్లడైంది. రాష్ట్ర నాయకత్వం తగినంత స్థాయిలో దూకుడు ప్రదర్శించడం లేదని కార్యకర్తలు భావిస్తున్నారు. ప్రధానంగా కీలక నేతల మధ్య ఐక్యత, సమన్వయ లోపం వంటివి పార్టీ ఎదుగుదలకు అడ్డంకిగా మారాయి. వీటిని సవరించుకుంటేనే రెండు ప్రత్యర్థి పార్టీలను ఢీకొనడం సాధ్యమవుతుందని క్యాడర్ నమ్ముతోంది.

**బలోపేతం కావాలనే ఆకాంక్ష ఉన్నా..**

తెలంగాణలోబలోపేతం కావాలని బీజేపీలోని క్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకత్వం దాకా ప్రతి ఒక్కరూ బలంగా కోరుకుంటున్నారు. ఇందుకోసం తీవ్రమైన పోరాటం చేయాలన్న అభిప్రాయం అందరిలోనూ ఉంది. ప్రత్యర్థి పార్టీలు దూకుడుగా వెళ్తున్న తరుణంలో, బీజేపీ కూడా అంతే వేగంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆశిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు, ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వంటి కార్యక్రమాల ద్వారానే ఉనికిని చాటుకోవచ్చని భావిస్తున్నారు. బెంగాల్‌లో సామాన్యుల నుంచి నాయకులను తయారు చేసినట్లే, ఇక్కడ కూడా స్థానిక సమస్యలపై స్పందించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ వినిపిస్తోంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు కమలం పార్టీకి సవాల్‌గా మారాయి. ఇటీవల జరిగిన జగిత్యాల సభ, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన ప్రసంగం గులాబీ శ్రేణుల్లో కొత్త ఊపు తీసుకొచ్చింది. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న అనుభవం, క్షేత్ర స్థాయిలో పట్టు బీఆర్ఎస్‌కు బలం పెంచుతున్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల సహజంగానే ఆ పార్టీకి పాలనాపరమైన అనుకూలత ఉంది. ఈ రెండు బలమైన శక్తులను బీజేపీ ఒకేసారి ఎదుర్కోవాలంటే కేవలం మాటలతో సరిపోదని, వ్యూహాత్మకమైన అడుగులు వేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా ఇతర పార్టీల నుంచి బలమైన నాయకులను ఆహ్వానించడం, క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలను మరింత బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. మరి ఏ మేరకు ఇలాంటి చర్యలు చేపడతారో, తెలంగాణలో ఏ స్థాయిలో బలపడతారో చూడాల్సి ఉంది.

# కమ్యూనిస్టు పాలన లేని దేశం!

నీడన విప్లవ భావజాలాన్ని రగిలించింది వామపక్షవాదం. ఒకప్పుడు ఈ దేశాన్ని గడగడ లాడించిన ఈ నినాదం.. ఇప్పుడు ఉనికిని వెతుక్కుంటుంది. ఒకప్పుడు దేశ రాజకీయాలను ఏలిన ఈ పార్టీ ఇప్పుడు పూర్తిగా పతనం అయ్యింది. లెఫ్ట్ పార్టీల కోటలు ఒక్కొక్కటి కూలిపోతున్నాయి. కేరళలో ఓటమితో వామపక్షం అనేది పూర్తిగా కనుమరుగు కావడం బాధ కలిగిస్తోంది.ప్రత్యేక పాత్ర..: దేశ రాజకీయాల్లో వామపక్షాలది ప్రత్యేక పాత్ర. సిపిఎం, సిపిఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ ఎస్ పి ల సమాహారం వామపక్ష కూటమి. చాలా రాష్ట్రాల్లో సుదీర్ఘకాలం



పాలించింది ఈ కూటమి. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపురాల్లో దశాబ్దాల పాటు పాగా వేసింది. బలమైన శక్తిగా కొనసాగింది. కానీ క్రమేపి తన ప్రభావాన్ని కోల్పోతూ వచ్చింది. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ.. విపక్షాలన్నింటి కంటే ఎక్కువ సీట్లు సాధించి దేశంలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అక్కడకు ఐదేళ్లకు 1957లో కేరళలో విజయాన్ని సాధించింది. ప్రపంచంలో ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన మొట్టమొదటి ప్రభుత్వం అది. కానీ తదనంతర కాలంలో కమ్యూనిస్టు పార్టీలో చీలిక వచ్చింది. సిపిఐ, సిపిఎం గా వేరు పడ్డారు వామపక్ష భావజాలం ఉన్న నేతలు. 1977లో పశ్చిమ బెంగాల్ లో సిపిఎం అధికారంలోకి వచ్చింది. దాదాపు 34 సంవత్సరాల పాటు నిరంతరాయంగా ఆ పార్టీ అధికారంలో ఉంది. 23 సంవత్సరాల పాటు జ్యోతిబసు ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారు. కానీ 2011లో పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ చేతిలో సిపిఎం ఓడిపోయింది. నాటి నుంచి వామపక్షాల పతనం ప్రారంభం అయింది. ఒక్కో రాష్ట్రం చేజారుతూ వచ్చింది. తొలుత పశ్చిమ బెంగాల్, తరువాత త్రిపుర, ఇప్పుడు కేరళలో ఆ పార్టీ పూర్తిగా పతనం అంచున నిలబడింది.

**చిరస్మరణీయమైన విజయాలు..**

దేశ రాజకీయ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయమైన విజయాలను అందుకున్నాయి వామపక్షాలు. 2004 లోక్సభ ఎన్నికల్లో ఏకంగా 59 సీట్లు గెలుచుకుని నాడు యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించాయి కమ్యూనిస్టులు. అప్పట్లో ప్రకాష్ కారత్, సీతారాం ఏచూరి వంటి నాయకులు ఢిల్లీ పీఠాన్ని శాసించారు. పశ్చిమ బెంగాల్ లో 34వేల తిరుగులేని పాలన, కేరళలో ప్రత్యామ్నాయ అధికార మార్పిడి, త్రిపురలో ఇనుపకోట వంటి విజయాలతో ఎర్రజెండా విశ్వరూపాన్ని చూపింది. కానీ 2011లో బెంగాల్లో ఓటమి, 2018లో త్రిపుర కోట చేజారడం, ఇప్పుడు ఏకంగా కేరళలో వచ్చిన ఫలితాలతో.. పూర్తిగా నిరసించి పోయాయి వామపక్షాలు.

# మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్--2, ఫేజ్--3పై చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫేజ్--2, ఫేజ్--3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతో మెట్రో ఫేజ్--1ను ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్‌ఎల్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఫేజ్--2ను భారత ప్రభుత్వం -- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ -- భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్--3గా చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను కూడా ఇప్పటికే సమర్పించామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్వీఎస్ రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**కేరళలో మోదీ, అమిత్‌షాలను ఓడించాం: సీఎం**

తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు స్పందించారు. 'కేరళలో కాంగ్రెస్ విజయం సాధించింది. అక్కడ రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నరేంద్ర మోదీ, అమిత్‌షాలను ఓడించారు. వాళ్లకు అక్కడ ఒక్క స్థానం మాత్రమే దక్కింది. అదీ వాళ్ల పనితీరు..'అంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు.

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

కోల్‌కతా,మే6(ఆర్ఎన్ఎ): పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. దీనిపై కసరత్తు జరుగుతుండగానే 9న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు సాగుతున్నారు. బెంగాల్ నేత ఎంపికకు పరిశీలకుడిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా రానున్నారు. అందుకే మే 9వ తేదీ శనివారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.

# రైతులు ధైర్యం కోల్పోవద్దు..



మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. రెండేళ్లలో రాబంధు రాజ్యం పోయి.. రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంగ్రామ సదస్సులో రైతుల పక్షాన నాలుగు తీర్మానాలు చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ రాబంధు పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని.. రోడ్డున పడ్డ ఒక్కో రైతు కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు సంగ్రామ సదస్సులో చేసిన తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానని అన్నాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఏ ఊరికైనా వెళ్లి అడుగుదాం.. ఒక్క ఊరిలోనైనా రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చారానా.. టోపీ బారానా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు, కమీషన్లు, కొట్లాటలే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి 69సార్లు ఢిల్లీకి వెళ్లాడని.. కానీ 69 పైసలు కూడా తేలేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లి రేవంత్ రెడ్డి కప్పం కడుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్ బంధు నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజల గురించి పట్టించుకునే వాళ్లే లేరని అన్నారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవు.. కానీ రాహుల్ గాంధీకి మాత్రం మూటలు పంపిస్తున్నాడని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను నంబర్‌వన్ స్థానంలో నిలిపారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆగమైన తెలంగాణను బాగుచేసింది బీఆర్ఎస్ అని తెలిపారు. రైతు ప్రగతికి కేసీఆర్ అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే రైతును బాగా చూసుకున్న నాయకుడు దేశంలోనే లేడని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు ప్రగతికి విప్లవం సృష్టించామని అన్నారు. పదేళ్లలో రైతులకు రూ.5లక్షల కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకటి రోజులు వస్తున్నాయని వాపోయారు.

# సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

# మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

## బాధితులకు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకుంటామన్న న్యాయవాది

## కానీ ఈ కేసులో ఆమె తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం

## మంగ్లీ, ఆమె సోదరుడిపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని వెల్లడి

## వీటికి వారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న



మైక్రోఫైనాన్స్ కేసులో గాయని మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన చేశారు. ఈ కేసులోని బాధితులకు మంగ్లీ, ఆమె సోదరుడు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకోవడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. మైక్రోఫైనాన్స్ కేసులో మంగ్లీ ప్రతిసారి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివపై గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలలో కేసులు ఉన్నాయని తెలిపారు.ఈ కేసులకు సంబంధించి వారు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మైక్రోఫైనాన్స్ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తాము డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసినట్లు తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఆయన తెలిపారు. మైక్రోఫైనాన్స్ పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మించి మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది కోట్లాది రూపాయల మోసగించారని పలువురు బాధితులు సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావును కలిశారు. ఈ విషయం తెలుసుకోవడానికి సుబ్బారావు సంప్రదించగా, మంగ్లీ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరోవైపు, తనపై దుష్ప్రచారం చేయడం ద్వారా న్యాయవాది సుబ్బారావు ప్రాచుర్యం పొందాలనుకుంటున్నారని మంగ్లీ అదే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, మే 06 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సమక్షంలో జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టిపిసిసి ప్రొటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు భారీఎత్తున పాల్గొన్నారు.

# భార్య వివాహేతర సంబంధం.. కిరాతకంగా హత్య చేసిన భర్త!



కృష్ణా జిల్లా: భార్య మరొకరితో సహజీవనం చేస్తోందని తెలుసుకుని ఆమెను అతి కిరాతకంగా ఇనుప రాడ్డుతో మోది హతమార్చిన ఘటనలో నిందితులను అదుపులోకి తీసుకున్నామని గుడివాడ డీఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం డీఎస్పీ నిందితుల వివరాలను వెల్లడించారు. దిమ్మిటి ప్రసన్నకుమారి(30) తన భర్త మురళీ కృష్ణతో వివాదాల కారణంగా భర్తను వదిలేసి మరో వ్యక్తితో పామర్రులో సహజీవనం చేస్తోంది. తనతో కాపురం చేయకుండా కుటుంబ పరువు తీస్తున్నట్లుగా భావించిన మురళీకృష్ణ తన అన్నదమ్ములను వెంట బెట్టుకుని ఈనెల 4వ తేదీ ఉదయం రెండు బైక్‌లపై పామర్రు వచ్చాడు. ప్రసన్నకుమారి ఉంటున్న ఇంటికి వెళ్లి తలుపులు బద్దలు కొట్టి ఆమెను ఇనుప రాడ్డుతో మోది చంపాడు. అనంతరం నిందితులు అక్కడ నుంచి పారిపోతూ దుస్తులు, ఆమెను చంపడానికి ఉపయోగించిన ఇనుపరాడ్డును గుడివాడ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన పొదలలో పడవేసి వెళ్లి పోయారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి గోళ్ల రాజారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మీప్రసన్న కుమారిని తన అల్లుడు మురళీ కృష్ణ, అన్నయ్య రాంబాబు, మరో తమ్ముడు నాగేశ్వరరావు అలియాస్ చంటి తన అన్నయ్య రాంబాబు కుమారుడు మైనర్ అయిన మరో వ్యక్తితో కలిసి తన కుమార్తెను ఇనుప రాడ్డుతో కొట్టి చంపినట్లుగా ఆ రిపోర్టులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి పామర్రు ఇన్‌ఛార్జి గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్ కొంది మంది సాక్షులను విచారించగా తదుపరి పామర్రు సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ నాగ ప్రసాద్ విచారణను కొనసాగిస్తూ మరి కొందరు సాక్షులను విచారించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో పామర్రు నుంచి గుడివాడ వెళ్లే రోడ్డులో కొత్తూరు దాటిన తర్వాత కొడాలి రామేశ్వరరావు మునగతోట పక్కన నిందితులు వారు దాచిన ఇనుప రాడ్డు బట్టలు వెతుకుతుండగా, పామర్రు సీఐ సీహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ కె.శ్రీనివాస్ సిబ్బందితో వెళ్లి నిందితులను పట్టుకున్నారు. ఇనుపరాడ్డు, దుస్తులు, వారు వాడిన ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిందితులను తదుపరి విచారణ కోసం కోర్టులో హాజరు పరుస్తామన్నారు. నిందితులపై రౌడీ షీట్ తెరుస్తామని డీఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పామర్రు సీఐ, ఎస్ఐలను ఆయన అభినందించారు.

## అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

జయశంకర్ భూపాలపల్లి,మే6 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జిల్లాలో సుమారుగా 20.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మల్హర్, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో వర్షపాతం నమోదయింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి నియామకం

### స్టే విధించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ఎడిటోరియల్

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం

# మమతా బెనర్జీ అహంకారం!



ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్‌ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత్త ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నది క ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే

తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవుతుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు.

# కాలం - మనిషికి గురువు, జీవితానికి న్యాయమూర్తి

**కాలం ముందు అందరూ సమానులే రాజు అయినా, రంకు అయినా, తెలివైనవాడు అయినా, అజ్ఞాని అయినా. కాలం తన పరీక్షలో ఏ పక్షపాతమూ చూపదు.మానవ జీవిత ప్రయాణంలో మనం అనేక పరీక్షలను ఎదుర్కొంటాం. పాఠశాల గదుల్లో రాసే పరీక్షలు, కెరీర్ లో ఎదురయ్యే సవాళ్లు, బంధుత్వాల్లోని ఒడిదుడుకులు ఇవన్నీ మన సామర్థ్యాన్ని, సహనాన్ని మారుస్తూ ఉంటాయి. కానీ, వీటన్నింటికీ మించి మనిషిని నిజమైన కోణంలో కొలిచే ఏకైక కొలమానం కాలం . కాలం పెట్టే పరీక్ష కేవలం తెలివితేటల మీద ఆధారపడి ఉండదు.**



అది మనిషిలోని జ్ఞానాన్ని, ధైర్యాన్ని, కరుణను, మరియు నిజాయితీని ఒక్కో పొరను తొలగిస్తూ లోపలి వాస్తవాన్ని బయటకు తీస్తుంది. విద్యా పరీక్షలో ఫెయిలైనా మళ్ళీ ప్రయత్నించవచ్చు, కానీ కాలం పరీక్షలో ఒకసారి నిలబడలేకపోతే, ఆ ముద్ర జీవితకాలం మన వెంటే ఉంటుంది.చరిత్ర పుటలను తిరగేస్తే, కాలమే నిజమైన న్యాయమూర్తి అని స్పష్టంగా అర్థమవుతుంది. ఒకప్పుడు రాజ్యాలను ఏలిన చక్రవర్తులు, ప్రజలను తమ కనుసన్నలతో శాసించిన నియంతలు నేడు ఎక్కడ ఉన్నారు? వారి పేర్లు చరిత్ర పుస్తకాలలో కేవలం అక్షరాలుగా మిగిలిపోయాయి. ఒకవేళ వారి చరిత్ర గుర్తుండిపోయినా, అది వారి అధికారం వల్ల కాదు, వారు చేసిన పనుల వల్ల.అదే సమయంలో, ఎటువంటి గుర్తింపు కోరుకోని నిరాడంబరమైన మహాత్ములు, పేదలకు సేవ చేసిన వారు, జ్ఞానాన్ని పంచిన వారు కాలం గడిచే కొద్దీ వారి విలువ పెరుగుతూనే ఉంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో అజ్ఞాతంగా పోరాడిన వేలాది మంది వీరులను కాలం మర్చిపోలేదు. వారు ఏ పురస్కారమూ పొందకపోయినా, వారి త్యాగం ఒక దీపంలా వెలుగుతూనే ఉంది. ఎందుకంటే కాలం అధికారాన్ని కాదు, వ్యక్తిత్వాన్ని మాత్రమే గౌరవిస్తుంది.సుఖసమయాల్లో ప్రతి ఒక్కరూ మంచివారే. నవ్వుతూ పలకరించే ముఖాలు, తోడుగా ఉండే మనుషులు చాలామంది ఉంటారు. కానీ కష్టాలు వచ్చినప్పుడు మాత్రమే మనిషిలోని అసలైన ముఖచిత్రం బయటపడుతుంది. ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడు స్నేహితుడికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారా? అనారోగ్యంతో ఉన్నప్పుడు మీ పక్కన నిలబడ్డారా? నిరాశ అంధకారంలో మునిగినప్పుడు భరోసా ఇచ్చారా?ఈ ప్రశ్నలకు జీవితం ఒక్కొక్క నాడు సమాధానం చెబుతుంది. అందుకే పెద్దలు చెప్పిన మాట అక్షర సత్యం.కష్టంలో తెలుసు నేస్తం, కాలంలో తెలుసు మనిషి. కాలం అనే అగ్నిలో మనిషి నిజమైన బంగారంలా మెరుస్తాడా, లేక సామాన్యమైన రాయిగా మిగిలిపోతాడా అనేది ఆ కష్ట కాలమే నిర్ణయిస్తుంది. సమస్యలు మనల్ని ఇబ్బంది పెట్టడానికి రావు, మనలోని అసలైన స్వభావాన్ని పరీక్షించడానికి వస్తాయి.నేటి యువతలో చాలామంది తాత్కాలిక విజయాలకు పొంగిపోతుంటారు. సోషల్ మీడియా యుగంలో, ప్రతిదీ ఒక్క రాత్రిలో జరగాలని, తక్కువ కష్టంతో గొప్ప ఫలితాలు దక్కాలని ఆశిస్తున్నారు. కానీ, కాలం వారికి ఒక సత్యాన్ని పదే పదే బోధిస్తుంది సత్వర విజయాలు ఎప్పుడూ తాత్కాలికమే.వేరుశెనగ మొక్క కొన్ని నెలల్లోనే పెరుగుతుంది, కానీ మహావృక్షం దశాబ్దాల కాలం తీసుకుంటుంది. వేగంగా పెరిగింది తుపానుకు తట్టుకోలేదు, కానీ వేళ్లను లోతుగా నాటుకున్న వృక్షం దశాబ్దాలపాటు నిలబడుతుంది. జీవితంలో మనం నిర్మిస్తున్నది ఏమిటి? కేవలం భ్రమల సౌధమా లేక విలువల వృక్షమా? కాలమే దీనికి సమాధానం చెప్పాలి. నిరంతర సాధన, ఓర్పు, మరియు నిజాయితీ మాత్రమే శాశ్వత విజయాన్ని అందించగలవు.కాలం పరీక్షలో నెగ్గాలంటే సహనం అనే ఆయుధం అత్యంత అవసరం. సహనం అంటే బలహీనత కాదు, అది అత్యున్నతమైన శక్తి. ఒక రైతు విత్తనం వేసిన రోజే పంట కోయాలని ప్రయత్నించడు. నీళ్ళు పోసి, కలుపు తీసి, రుతువుల కోసం ఓపికగా వేచి ఉంటాడు. అదే విధంగా, జీవితంలో మనం చేసే శ్రమ ఎల్లప్పుడూ వెంటనే ఫలించకపోవచ్చు.మహాభారతంలోని పాండవులు అడవిలో గడిపిన పన్నెండేళ్ల అజ్ఞాతవాసం ఒక గొప్ప ఉదాహరణ. ఆ సమయంలో వారికి ఓపికే రక్ష, ధర్మమే మార్గం. ఫలితం వచ్చే వరకు నిరీక్షించడం, దారి తప్పకుండా ప్రయత్నించడం ఇదే కాలం పెట్టే పరీక్షలో ఉత్తీర్ణతకు మార్గం. నేటి ఇన్‌స్టంట్ సంస్కృతిలో మనం కోల్పోతున్నది ఇదే. ఒక మంచి పుస్తకాన్ని చదవడానికి, బలమైన స్నేహాన్ని పెంచుకోవడానికి, గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడానికి కాలాన్ని కేటాయించాల్సిందే.జీవితం అంటేనే బాధల, సంతోషాల సమ్మేళనం. ప్రేమించిన వారి వియోగం, అనుకోకుండా వచ్చే ఆర్థిక నష్టం, నమ్మిన వారి వెన్నుపోటు ఇవన్నీ మనసును గాయపరుస్తాయి. అలాంటి సమయంలో కాలం అన్నీ మాన్పుతుంది అని పెద్దలు అంటారు. మొదట్లో ఈ మాటలు వట్టి ఊరటగా అనిపిస్తాయి. కానీ కాలం గడిచేకొద్దీ, ఆ మాటల్లోని లోతు అర్థమవుతుంది.నేటి గాయం రేపు ఒక పాఠం అవుతుంది. నేటి అంధకారం రేపు కొత్త కాంతికి పునాది అవుతుంది. కాలం మనకు ఇచ్చే గొప్ప వరం విస్మృతి మరియు పరిణితి . అయితే, కాలం గడిస్తే చాలు అన్నీ తానే సరిపోతాయని నిష్క్రియగా కూర్చోవడం సరికాదు. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడమే నిజమైన జ్ఞానం. ప్రతి నిమిషం ఒక అవకాశం. మనం ఇప్పుడు చేసే చిన్న చిన్న మంచి పనులు చదవడం, నేర్చుకోవడం, ఇతరులకు సాయం చేయడం ఇవన్నీ కలిసి మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి.చివరిగా ఒక ప్రశ్న రాబోయే తరాలకు మనం ఏం అందిస్తున్నాం? మనం సంపాదించే డబ్బు, హోదా, అంతస్తులు వీటన్నింటినీ కాలం చెరిపివేస్తుంది. కానీ మనం జీవించిన తీరు, పంచిన ప్రేమ, నిర్మించిన నైతిక విలువలు ఇవే కాలానికి అతీతంగా నిలుస్తాయి. ఒక చెట్టు నాటితే, ఆ నీడలో మనం కూర్చోకపోవచ్చు. కానీ ఆ చెట్టు నాటిన వ్యక్తి పేరు కాలం గడిచినా చెరగదు.తెలుగులో ఒక గొప్ప సామెత ఉంది. కాలానికి తగినట్లు మెలగాలి, కాలాన్ని అనుసరించి జీవించాలి. దీని అర్థం ప్రవాహంలో కొట్టుకుపోవడం కాదు. కాలాన్ని అర్థం చేసుకుని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా స్వయాన్ని తీర్చిదిద్దుకుంటూ, నైతిక విలువలను వదులుకోకుండా జీవించడం. అదే అసలైన సంస్కృతి.కాలాన్ని జయించడం అంటే గడియారాన్ని ఆపడం కాదు, లేదా కాలానికి అతీతంగా వెళ్లడం కాదు. నిజార్థంలో కాలాన్ని జయించడం అంటే కాలం మనల్ని పరీక్షించినప్పుడు సగర్వంగా, నిటారుగా నిలబడటం. ఒత్తిడిలో కూలిపోకుండా, నిరాశలో మునిగిపోకుండా, విజయంలో అహంకారానికి లొంగిపోకుండా, స్థిరంగా మానవత్వంతో జీవించడం. అదే కాలం పెట్టే అతిపెద్ద పరీక్షలో నెగ్గడం.చివరగా, ప్రతి పాఠకుడికి నా విన్నపం ,మీ జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా, ఏ గొప్ప విజయం సాధించినా ఒక్క నిమిషం ఆగి ఆలోచించండి. కాలం ఏమి చెబుతుందో వినండి. అది మీకు గురువు, న్యాయమూర్తి, మరియు మిత్రుడు. కాలాన్ని గౌరవిద్దాం. కాలాన్ని ప్రేమించి, సద్వినియోగం చేసుకుందాం. ఎందుకంటే కాలమే పరీక్ష, మన జీవితమే దానికి ఇచ్చే సమాధానం.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## పులి సులోచనరావు నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గుడిబండ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఎస్ఐ), పులి రాజారావు



కోదాడ : సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన పులి సులోచనరావు గౌరవప్రదంగా కలిసి అభినందనలు తెలియజేసిన గుడిబండ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు గారు (రిటైర్డ్ ఎస్ఐ), పులి రాజారావ ,ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ---"పులి సులోచనరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు రావడం మాకు గర్వకారణం. ఆయనకు పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, సేవా భావం, నాయకత్వ లక్షణాలు ఈ పదవికి తగినవే. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని మేము నమ్ముతున్నాము" అని తెలిపారు.అలాగే, "గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం యువ నాయకులకు ఆదర్శం. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసే కృషికి మా పూర్తి మద్దతు ఉంటుంది" అని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పులి సులోచనరావు స్పందిస్తూ "మీరు అందరూ ఇచ్చిన ఆశీస్సులు, ప్రోత్సాహం నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తున్నాయి. పార్టీ బలోపేతం, ప్రజల సేవే నా ప్రధాన లక్ష్యం. మీ అందరి సహకారంతో పార్టీని ముందుకు తీసుకెళ్తాను" అని తెలిపారు.

## ఉపాధి కోసం దరఖాస్తులు... ఇంటర్వ్యూలకు పిలుపు




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 6: మునిసిపల్ పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా) కింద వివిధ వృత్తుల్లో స్వయం ఉపాధి కోసం రుణాలకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ నిరుద్యోగులకు ఈ నెల 8న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు.మునిసిపల్ కార్యాలయం పరిధిలో బీసీ భవన్‌లో ఉదయం 11 గంటలకు బ్యాంకు అధికారులతో కలిసి జాయింట్ ఐడెంటిఫికేషన్ క్యాంప్ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.రుణాల కోసం ఈవీ టూ వీలర్లకు 111 మంది, ఈవీ త్రి వీలర్ (పాసెంజర్)కు 79 మంది, పాడి గేదెల కోసం 3 మంది, మరియూ సౌర పంపుల కోసం దరఖాస్తులు రావడంతో మొత్తం 196 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకానున్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికేట్లు, పాస్‌పోర్ట్ సైజు రంగు ఫోటోలతో సమయానికి హాజరుకావాలని కమిషనర్ సూచించారు.

## ముందు గృహ గణన.. తర్వాత జనాభా లెక్కలు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 6 : జనాభా గణన-2026లో భాగంగా గృహ గణన కార్యక్రమానికి మిర్యాలగూడ మండలంలో శ్రీకారం చుట్టారు. బుధవారం తహసీల్దార్ పి.శ్రీనివాస్ సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు గణన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని 46 గ్రామపంచాయతీల్లో గృహ వివరాల సేకరణ కోసం 20 మంది సూపర్‌వైజర్లు, 120 మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు. మొత్తం 157 హౌస్ బ్లాక్‌లుగా విభజించి ప్రతి బ్లాక్‌కు ఎన్యూమరేటర్లను కేటాయించినట్లు చెప్పారు.ముందుగా గృహ గణన పూర్తి చేసి, అనంతరం జనాభా గణన చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సిబ్బందిని సూచించారు.



# పేదల ముంగిటకే 'ప్రజాపాలన'





- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- మే నెలాఖరుకు రెండో విడత మంజూరు
- 35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం
- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో కొండంత అండ
- గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**రైతు పక్షపాతి మన ప్రభుత్వం...**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు. "నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**సొంతింటి కల సాకారం...**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. "ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**మహిళా సాధికారతే లక్ష్యం...**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి చలో పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ పిలుపు**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాశం భాస్కర్ హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మే 10 వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోనీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్లతో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడంజరుగుతుందని,రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని,అదేవి ధంగాతెలంగాణ లోకాషాయజెండాఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలనివారుపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, రాస వెంకట్,మైసొల్ల రామ నర్సు,మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం,వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామచంద్రం,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు వట్టి పల్లి సంతోష్,సైదుల్ రెడ్డి, రాజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోదీ సభను విజయవంతం చేద్దాం - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఈనెల10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధు

## రాష్ట్ర భట్టరాజు సంఘం కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ గా చక్రహరి బాలరాజు నియామకం



**కుత్బుల్లాపూర్, మే 06 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర భట్టారాజ సంఘం కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సంఘ పెద్దలు చక్రహరి బాలరాజు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భట్టరాజ సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చక్రహరి బాలరాజు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన ఈ పదవీ బాధ్యతలు మరింత బాధ్యతను పెంచాయని పార్టీ పటిష్టతకు,సంఘ అభ్యున్నతికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కాంగ్రెస్ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి,అగ్రనేతలకు సంఘం గౌరవాధ్యక్షులు కూరపాటి భూపతి రాజు,రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు,ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు,మేడ్చల్ జిల్లా భట్టరాజ సంఘం అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,ప్రధాన కార్యదర్శి లోలభట్టు కృష్ణంరాజు,కోశాధికారి చక్రహరి శ్రీనివాస్ రాజు,జిల్లా బాధ్యులు చక్రాల రేవతి నంద్,తంగెళ్ల రాధాకృష్ణ భట్,ఎస్.పాపారాజు కూరపాటి శ్రీ రామరాజు,సరస్వతి నరేందర్ రాజు,కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,కార్యవర్గ సభ్యులు, యావత్ కుల బంధువులందరి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపడం తోపాటు చక్రహరి బాలరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం...అభినందనల వెల్లువ



**మేడ్చల్ - మల్కాజ్ గిరి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియమితులవడం ఆనందదాయకమైన విషయం. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, మార్క్‌ఫెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా సేవలందించిన స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన తనయుడు శ్రీరామ్ చక్రవర్తి ఈ కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల మున్నూరు కాపు సమాజంలో హర్షాతిరేకం వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు పార్టీ పట్ల అంకితభావం, ప్రజలతో మమేకమై పనిచేసే తత్వం, సామాజిక సేవ పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ఈ పదవికి ఆయన ఎంపిక కావడం విశేషం. మున్నూరు కాపు సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.


## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం బాచుపల్లిలోని ఆయన నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. స్థానిక నాయకులతో కలిసి హనుమంత రెడ్డి కేక్ కట్ చేయించగా, ఆయనకు కేక్ తినిపించి, శాలువా కప్పి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ "ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తే పార్టీ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రముఖ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మి, గాదె శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొని హనుమంత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా నాయకుల ఐక్యతను చాటిచెప్పాయి.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# అల్విన్ కాలనీ పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట

## చెత్త, మట్టి తొలగింపుపై దశలవారీ చర్యలు

### అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉన్న అల్విన్ కాలనీ ఫేజ్--2, పాపమ్మ బస్తీ కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమాలు వేగం పుంజుకుంటున్నాయి. డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా స్థానిక సమస్యలను గుర్తించి, రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ సమస్యలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారని వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఇప్పటికే అల్విన్ కాలనీలో చెత్త, మట్టి తొలగింపు పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ "కాలనీల్లో పరిశుభ్రత కోసం దశల వారీగా చర్యలు తీసుకుంటాం. అన్ని ప్రాంతాల్లో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగిస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి, బస్తీలకు వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను రోడ్లపై, నాళాల్లో లేదా చెరువుల్లో వేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని హెచ్చరించారు. అలాగే, జీహెచ్ఎంసీ సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి పనిచేసి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్, వెంకట్ రెడ్డి తదితర నాయకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన కాలనీ – – ఆరోగ్యకరమైన జీవనం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# పోలీసుల వేషంలో దోపిడీ

### బాలానగర్ పోలీసుల చాకచక్యంతో నిందితుడు అరెస్ట్

### ప్రజల భద్రతే మా ప్రాధాన్యం -- అప్రమత్తతే రక్షణ!

### బాలానగర్ సీఐ టి. నరసింహ రాజు

**బాలానగర్, మే 06 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పరిధిలో సంచలనం సృష్టించిన పోలీసుల వేషంలో మోసపూరిత దందాకు పాల్పడిన కేసులో పోలీసులు కీలక ముందడుగు వేశారు. పోలీసు అధికారులుగా నటిస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నిందితులపై చర్యలు తీసుకుని ఒకరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 4న ఉదయం 9:00 గంటలకు వుతరడి వినయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. రాత్రి సుమారు 10:45 గంటల సమయంలో, ఫిర్యాదుదారుడు తన స్నేహితుడితో కలిసి పంచశీల కాలనీ గ్రౌండ్‌లో ఉండగా, ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి పోలీసులుగా నటించారు. బ్రీత్ అనలైజర్ పరీక్ష పేరుతో రూ. 10,000 డిమాండ్ చేశారు. ఈ మేరకు డబ్బులు ఇవ్వలేదని దాడికి పాల్పడ్డారు. ఫోన్‌పే ద్వారా బలవంతంగా రూ. 2,800 ట్రాన్స్‌ఫర్ చేసి ఇంతటితో ఆగకుండా అదే రాత్రి మరో వ్యక్తిని టార్గెట్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఎ-1: సంతోష్ కుమార్ (40)వృత్తి: సెక్యూరిటీ నివాసం: గురుమూర్తి నగర్, బాలానగర్, ఎ-2: సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ ఇమ్రాన్ (24) వృత్తి: రాపిడో డ్రైవర్ నివాసం గజలరామారం, జగద్గిరిగుట్ట నిందిలనుండి మొబైల్ ఫోన్లు -- 2 బైకులు -- 2 ఎస్పీఎఫ్ లోగోతో ఏఎస్ఎ బ్యాడ్జీలు ఖాకీ పోలీస్ క్యాప్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ప్రజల్లో అప్రమత్తత అవసరాన్ని మళ్లీ గుర్తుచేస్తోంది. నకిలీ పోలీసుల ముసుగులో జరుగుతున్న నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బాలానగర్ పోలీసులు సూచించారు.

# తెలంగాణ పర్యటనకు శ్రీకారం

### పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు జోరుగా సన్నాహాలు!

### బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు విచ్చేస్తుండడం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మే 10వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మహాసభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి డివిజన్‌లో బీజేపీ శ్రేణులు చురుకుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, వాల్ రైటింగ్ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో సభపై ఆసక్తిని పెంచుతున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా గోడపై పార్టీ గుర్తును చిత్రీకరిస్తూ ప్రజలను సభకు ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని, తెలంగాణకు కూడా కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం తెలంగాణ అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్షణపల్లి సూర్యారావు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ దేశబత్తుల సుధా రవి, కూకట్‌పల్లి నాయకులు సురేందర్ రెడ్డి, కర్క దాకయ్య, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య యాదవ్, శివరంజని, రూప తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, టీం వి.ఆర్.ఆర్ సభ్యులు పాల్గొన్నారు. సభకు భారీగా జనసమ్మర్దం ఉండే అవకాశమున్నందున, ప్రజలు ముందుగానే చేరుకుని ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆడపడుచు పెళ్లికి ఏ జే ఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనిపహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన చిందం బుజ్జమ్మ కిష్టయ్య కుమార్తె పూజ వివాహ వేడుకల్లో నాగిరెడ్డిపల్లి ఫంక్షనల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 10,000/పది వేల రూపాయలు ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆడపరచుకు పెళ్ళికానుక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఏ జే ఆర్ టీం సభ్యులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు



# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ అధ్యక్షతన జోనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ పరిధిలోని అన్ని విభాగాల హెడ్స్ (ఎచ్ ఓ డిస్ )పాల్గొన్నారు. వివిధ విభాగాల మధ్య అంతర్గత సమన్వయం లోపించకుండా చూడాలని, తద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం: పౌర సేవల డెలివరీ మరింత సమర్థవంతంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. లక్ష్యాల సాధన: వార్షిక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి విభాగం ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధత: రానున్న రోజులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు మరియు ఇతర అత్యవసర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని చర్చించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ మరియు ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# లింగరాజుపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూర్(ఎం)మే 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామ అభివృద్ధి కోసం గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి,ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి ఈ సందర్బంగా ఎమ్మెల్యే స్పందించి నిధులు కేటాయిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,యూత్ నాయకులు ఎర్ర నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

### ప్రభుత్వం అదుకోవాలని రైతు బత్తిని నర్సయ్య వెల్లడి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మే06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద రైతు బత్తిని నర్సయ్య రోజు మాదిరిగా పశువులను మేముతుండగా విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందినది. విద్యుత్ ట్రాన్స్ ఫారం తక్కువ ఎత్తు ఉండడం వలన ప్రమాదం జరిగింది. సుమారు 60,000 వేల ఖరీదు కలదని రైతు కన్నీరు పెట్టారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.



# ఘనంగా కాంగ్రెస్ నేత కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కార్మిక నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షుడు, హెచ్ఏఎల్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్కనాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కొలనుహనుమంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక నాయకులు మాట్లాడుతూకొలను హనుమంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున,నాయకులు పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతూ, నాయకత్వానికి కార్మిక వర్గం మద్దతును చాటింది.


క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Email ID: crimemirrorts@gmail.com

9393 44 6188

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## ప్రమాదాల నివారణపై స్పెషల్ ఫోకస్..ట్రాన్స్‌పోర్ట్ యజమానులతో ఎస్పీ పవార్ సమావేశం

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం డ్రైవర్లతో, ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం నిర్వహించారు. జిల్లాలో బారి వాహనాల కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం డ్రైవర్లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు డ్రైవింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పవార్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం, అలసటతో వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా బారి వాహనాల ప్రమాదాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అందువల్ల డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రతి డ్రైవర్ "డిఫెన్సివ్ డ్రైవింగ్" అలవాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. అంటే మనం సురక్షితంగా డ్రైవ్ చేయడమే కాకుండా, ఇతర వాహనదారుల పొరపాట్లను ముందుగానే అంచనా వేసి, ప్రమాదాలను నివారించే విధంగా అప్రమత్తంగా వాహనం నడపడమని వివరించారు. ఇది ముఖ్యంగా లారీలు వంటి బారి వాహనాలు నడిపే, డ్రైవర్లకు




అత్యంత అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరిస్తూ, లైన్ డిసిప్లిన్ పాటిస్తూ,నిర్దేశిత వేగ పరిమితి పాటించాలని అన్నారు. వాహనాలు ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని అన్నారు. అలాగే మెకానికల్ సమస్య, ఏ ఇతర సమస్యలు వచ్చి వాహనం రోడ్డుపై నిలిపివేయాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ కోన్స్, రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, ఇండికేటర్లు ఉపయోగించి ఇతర వాహనదారులకు హెచ్చరిక ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జాతీయ రహదారి టోల్ ఫ్రీ నంబర్ 1033 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. డ్రైవర్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలని, ప్రయాణానికి ముందు వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలని, బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు, ప్రమాదాలు నియంత్రణకు బారి వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ, ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు భారీ వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. ఈ సమయాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్, అధిక వేగం, అనధికారిక పార్కింగ్ ఇలాంటి కేసుల్లో లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి "రహవీర్ పథకం" కింద ప్రోత్సాహక నగదు అందజేయబడుతుందని తెలిపారు. మొదటిసారి 25 వేలు ,రెండోసారి 50 వేలు, మూడోసారి లక్షల రూపాయల ప్రోత్సాహకం అందుతుందని వెల్లడించారు. మీ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా, ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రోడ్డు భద్రత అందరి బాధ్యతని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, మిర్యాలగూడ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, సెక్రటరీ రవీందర్ రావు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ కలసి శుభాకాంక్షలు తెలిపిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా నారాయణ్ అమిత్ మాలెంపాటి ఐఏఎస్ ని కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు శ్రీ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ల తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం: పడిశాలనాగరాజు



**కోదాడ మే 06 క్రైమ్ మిర్రర్ :** మునగాల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పడిశాల నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రతి పేదవాడికి సరైన న్యాయం జరిగే విధంగా రూపొందించారని ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటు కాకుండా ఆయన చూపిన మార్గంలో నడిచి భవిష్యత్తును నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి ముత్యాలు సార్, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్ ,వెంకన్న, శివ, పాల్గొన్నారు.



## ఘనంగా మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా శివకుమార్ ను కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల విష్ణు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్ పరశురామ్, పోసాల రాజు, సోహన్ రావు, పంతం వెంకటేశ్వర్లు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రాలను ప్రారంభించిన చైర్ పర్సన్

**రామకృష్ణాపూర్ మే 6 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను బుధవారం చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లయిన రాజీవ్ చౌక్, సూపర్ బజార్, ఏ-జోన్ రామాలయం, రైల్వే స్టేషన్, అమ్మ గార్డెన్ ప్రాంతాలలో ఈ చలివేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న తరుణంలో బాటసారులు,కూలీలు, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చాలని సంకల్పంతో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ,కౌన్సిలర్లు కె సతీష్ ఇంచార్జ్ మేనేజర్, ఆశ్రిత్ ఎం.ఎ.ఇ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదులకుంట చెరువు కబ్జాపై సీపీఐ ఆందోళన....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండలం కానామెట్టు గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువుపై జరుగుతున్న అక్రమ కబ్జాలు, నిర్మాణాలపై సీపీఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును ఆక్రమించి సెల్లార్ తవ్వకాలు చేపడుతున్న ఎస్వీఎన్ కన్స్ట్రక్షన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఆరు ఎకరాలు ఐదు కుంటల విస్తీర్ణంలో ఉన్న చెరువును రక్షించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు హెచ్చరించారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈ.రామకృష్ణ, కే.చందు యాదవ్, తుప్పాకుల రాములు, జెట్టి శ్రీనివాస్‌తో పాటు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలి

- సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో
- వాణిజ్య సిలిండర్ ధర పెంపును ఉపసంహరించుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు డిమాండ్

**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (పాలకీడు):** ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే అమాంతంగా పెంచిన వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ...వాణిజ్య సిలిండర్ ధర తగ్గించటం తో పాటు అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ పెట్రోలు వంటగ్యాస్ కొరతను నివారించాలని, రాష్ట్రానికి చెందిన కొంతమంది అవగాహన లేని బిజెపి పార్టీకి చెందినవారు దేశంలో రాష్ట్రంలో చమురుకు వంటగ్యాస్ కు ఎలాంటి కొరత లేదని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని పత్రికల్లో టీవీల్లో సోషల్ మీడియాలో పెట్రోల్ బంకుల ముందు గ్యాస్ ఆఫీసుల ముందు ప్రజలు బారులు తీరి ఉన్న విధానాన్ని కళ్ళు తెరిచి గుర్తించాలని కళ్ళు మూసుకొని పత్రిక ప్రకటనలు ఇవ్వరాదని ఆయన హితవు పలికారు. గ్యాస్ కొరత లేదంటూనే బ్లాక్ మార్కెట్లో వాణిజ్య సిలిండర్ ధర 6 వేలకు వంట గ్యాస్ సిలిండర్ 1600 కు అమ్ముతున్న మాట వాస్తవ కాదా అని ఇది బిజెపి పెద్దలకు తెలియదా అని గ్యాస్ కొరత ఉంటే బ్లాక్ లో నుంచి ఎలా లభ్యమవుతుందని బ్లాక్ చేస్తున్నది ఎవరు అమ్మించేది ఎవరు అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతానికి వాణిజ్య సిలిండర్ ధర అమాంతంగా వేయి రూపాయలకు పెంచారని డీజిల్ పై పెట్రోల్ పై వంట గ్యాస్ పై కూడా ధరలు పెంచేందుకు కేంద్రం




కసరత్తు చేస్తోందని అందువల్ల దేశ ప్రజలు.... బిజెపి చేస్తున్న ఈ జిత్తులమారి కుయుక్తులను గమనించి బహిరంగగా వ్యతిరేకించాలని మతం పేరుతో దేవుడి పేరుతో సెంటిమెంటు రగిలించి ఎన్నికల్లో లబ్ధి పొందుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి ధారా దత్తం చేస్తూ పేద మధ్యతరగతి వారికి నిత్యజీవితావసర వస్తువులతో పాటు గ్యాస్ పెట్రోల్ డీజిల్ అందుబాటులో కూడా చేస్తున్న ఈ అసమర్ధ పాలనకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు, శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,పడిశాల భిక్షం, భరత్ ,కొండమ్మ, అమరారపు ప్రమీల, వెంకటమ్మ సరోజన పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్

**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట :** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యానికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూర్యాపేట మండలం రాయిని గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, తూకాలు, మరియు రవాణా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. లారీలు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులు సైతం తమ ధాన్యాన్ని ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాల ప్రకారం కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపును (ట్రాన్స్‌పోర్ట్) ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పౌరసరఫరాలశాఖ అధికారులను ఆదేశించారు. గడువులోగా ధాన్యం సేకరణ పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లాలు, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శుభ పరిణామం

- దివ్యాంగులకు,వయోవృద్ధులకు ఉపకరణాల పంపిణీ... ● ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ● తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య





**యాదాద్రి జిల్లా, మే06, క్రైమ్ మిర్రర్:** మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో వికలాంగుల కార్పొరేషన్. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా దివ్యాంగులకు,వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి బుధవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిథిలుగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ద్వార దఫా దఫాలుగా పంపిణీ చేస్తున్నామని . ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ఇంకా పరికరాలు రాని వారు బాధ పడొద్దని త్వరలో మిగిలిన దివ్యాంగులకు అందరికి లబ్ది చేకూరేటట్లు చూస్తానని తెలియజేశారు.ఇప్పుడు సప్లై చేయబడుతున్న ఉపకరణాలు పంపిణీ పారదర్శకంగా జరిగిందని తెలిపారు.

**దివ్యాంగుల రక్షకుడు రేవంత్ రెడ్డి: ముత్తినేని వీరయ్య తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి అని ముత్తినేని వీరయ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైల్పై తొలి సంతకం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్స్, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం, రాజీవ్ యువ వికాసంలో ఐదు శాతం రిజర్వేషన్ లని దివ్యాంగుల సంక్షేమ ఆత్మగౌరవానికి ముఖ్యమంత్రి ప్రతీక కల్పించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా వివాహ ప్రోత్సాహక బహుమతి కింద రెండు లక్షల రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రస్తుతం 40 శాతం వైకల్యం ఉన్నవారికి కూడా స్కూటీలతో పాటు ఉపకరణాలు వాహనాలు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా, వరంగల్ కు చెందిన పారా అథ్లెట్ జివాంజి దీప్తి ఒలంపిక్స్ లో పథకం సాధించిన సందర్భంగా రూపాయలు ఒక కోటి నగదు బహుమతితో పాటు ఉద్యోగం 500 గజాల ఇంటి స్థలం కూడా ఇచ్చిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకి శస్త్ర చికిత్సలు చేసి సాధారణ వ్యక్తులుగా మార్చడం కోసం ఒక యజ్ఞం లా "బాల భరోసా" కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపుతూ రక్షణ కవచంలా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగుల రక్షకుడని అన్నారు.

**దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ శుభపరిణామం : అడిషనల్ కలెక్టర్**

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొని మాట్లాడుతూ... ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం మంచి పరిణామం అని దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో. పంపిణీ చేసిన ఉపకరణాలు. కార్పొరేషన్ ద్వారా 68. అలింకో సంస్థ ద్వార 518 మందికి పంపిణీ చేయటం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, గ్రంథాలయ సంస్థల ఛైర్మెన్ అవేజ్ చిస్థి,ఐఓసీయల్ ఈడి ఎస్ రావు, సీడీపీఓ లు వెంకట రమణ, శైలజ, స్వరాజ్యం,నాజీ,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది,అలింకో సిబ్బంది, 600 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి జన్మదినోత్సవాలు

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం సబితాఇంద్రారెడ్డి ఎల్లప్పుడూ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి నాయకత్వంలో ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోలాన్ సుభాష్‌రెడ్డి, రమేష్‌ముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, నోముల రాముయాదవ్, కొంపల్లి జగదీష్ నేత, రాజేష్‌యాదవ్, మైసిరెడ్డి, గంజి రాజు, మహేందర్, రిషి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి బలమైన అండగా నిలిచి, విజయపథంలో నడిపిస్తున్న ధైర్యవంతురాలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల పట్ల అపారమైన నిబద్ధత, కార్యకర్తల పట్ల అండగా నిలిచే నాయకత్వం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రత్యేకత అని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ కొలన్ సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో సబితాఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీకి బలమైన అండగా నిలిచి, విజయపథంలో నడిపిస్తున్న ధైర్యవంతురాలైన నాయకురాలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అని కొనియాడారు. ప్రజల పట్ల అపారమైన నిబద్ధత, కార్యకర్తల పట్ల అండగా నిలిచే నాయకత్వం, కష్టకాలంలో ధైర్యం నింపే వ్యక్తిత్వం ఇవే సబితాఇంద్రారెడ్డిని ప్రత్యేక నాయకురాలిగా నిలబెడుతున్న లక్షణాలు అని కొనియాడారు. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి ప్రజాసేవలో మరింత ఉన్న శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు డి.రమేష్‌ముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, నాయకులు నొముల రాముయాదవ్, మహేందర్‌ముదిరాజ్, కొంపల్లి జగదీష్ నేత, మైసిరెడ్డి, బండ రాజేష్‌యాదవ్, గంజి రాజు, రిషి, మన్నే శివముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ల కోసం ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత గుర్తింపును వెంటనే రద్దు చేయాలి

**కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**



**భువనగిరి, మే 06(క్రైమ్ మిర్రర్):** వృద్ధాప్య పెన్షన్ల కోసం ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ వల్ల లబ్ధిదారులు, ముఖ్యంగా వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెన్షన్ల దారుల ముఖ ఆధారిత గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బుధవారం భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, బస్వాపురం గ్రామాలలో పెన్షన్ల దారుల సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలిముద్రలు సరిపోలని వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నెపంతో ముఖ ఆధారిత గుర్తింపు పెట్టడం వల్ల ఫేస్ రికగ్నిషన్ సరిగ్గా పనిచేయక పోవడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏక్కడో పెన్షన్ల పంపిణీలో జరిగిన అవినీతి సాకుగా చూపించి మొత్తం పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టడం కరక్టు కాదని, పెన్షన్ల కోసం ఎర్రటి ఎండలో వృద్ధులు అవస్థలు పడుతున్నారని, ఫోన్లో ముఖం ఆధారితం రాకపోవడం వల్ల పలుమార్లు ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ ఆధారిత గుర్తింపు తీసివేసి పెన్షన్ల దారులకు పాత పద్ధతిలో పెన్షన్లు ఇవ్వాలని నర్సింహ కోరారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**ది సిటిజన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్**

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలు పడుతున్న ఇబ్బదులపై అధికారులు దృష్టిసారించి పరిష్కరించాలని ది సిటిజన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్ పేర్కొన్నారు. మణికొండలోని శివపురి వీకర్ సెక్షన్స్ కాలనీలో రోడ్డు నెంబర్ 2జే వద్ద సమాధుల గోడ సమీపంలో ఉన్న ప్రస్తుత ట్రాన్స్‌ఫార్మర్ స్థానిక అవసరాలకు సరిపోకపోవడంతో పాటు గణేష్ మండపం సమీపంలో ఓహెచ్ కేబుల్ ఏర్పాటు పనులు కూడా అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్ పరిమితుల కారణంగా ఈ పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడి, ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రస్తుత ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే అప్‌గ్రేడ్ చేయడం లేదా మార్పిడి చేయాలన్నారు. గుర్తించిన ప్రాంతంలో ఓహెచ్ కేబుల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వేసవి తీవ్రత, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించాలన్నారు. అలాగే ప్రజల సమస్యలను త్వరితగతిన తెలుసుకోని స్పందించేందుకు అధికారులు ఎక్స్, ట్వీటర్ వంటి సోషల్ మీడియా వేదికలలో చురుకుగా ఉండాలని సూచించారు. ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.





## తులిసివనం కాలనీ రోడ్డులో ప్రమాదకర మ్యాన్‌హోల్

- పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు, తాత్కాలిక హెచ్చరికలకే పరిమితం
- వాహనదారులు, పాదచారులకు ముప్పు
- చిన్నపిల్లలకు, వృద్ధులకు పొంచి ఉన్న ప్రమాదం
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- తక్షణ చర్యలు కోరుతున్న ప్రజలు

పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 06: ఆమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమవుతోంది. తులిసి వనం కుంట కట్ట కింద ఉన్న సీసీ రోడ్డుపై మ్యాన్‌హోల్ తెరుచుకొని ఉండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. నడిరోడ్డులో ఉన్న ఈ మ్యాన్‌హోల్ ఎప్పుడైనా ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితి నెలకొంది. స్థానికులు గమనించి తాత్కాలికంగా కర్రలు పెట్టి హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆగ్రహానికి దారి తీసింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, కార్లకు ఇది పెద్ద ప్రమాదంగా మారింది. పాదచారులు, వృద్ధులు, చిన్నపిల్లలు ఈ మార్గంలో ప్రయాణించడం కష్టసాధ్యంగా మారింది.వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. తెరుచుకున్న మ్యాన్‌హోల్ కారణంగా వరదనీరు రోడ్డుపైకి చేరి సమీప ఇండ్లలోకి ప్రవేశించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా విచిత్రమేమిటంటే, ఈ రహదారి వెంట అధికారులు తరచూ సంచరించినప్పటికీ సమస్యను పట్టించుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా అపరిస్థితి తలెత్తితే బాధ్యత ఎవరిది అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌ను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వార్డు సమస్యలపై మున్సిపల్ అధికారులకు వినతి పత్రం

**మందమర్రి మే 6: (క్రైమ్ మిర్రర్) :** మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్ 6వ వార్డు సమస్యలపై వి హెచ్ పి ఎస్ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ బుధవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి లకు సమస్యలను వివరించారు.నల్ల కనెక్షన్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, వాటిపై మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే మంజూరైన సీసీ రోడ్ల పనులను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి గోదావరి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, చెడిపోయిన చేతి పంపులను మరమ్మతు చేయాలని సూచించారు.పారిశుద్ధ్య పనుల్లో జాప్యం లేకుండా చూడాలని, పరిశుభ్రత వల్ల అనారోగ్య సమస్యలు నివారించవచ్చని తెలిపారు. అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు.

వినతిపత్రంపై స్పందించిన కమిషనర్ రాజలింగు సంబంధిత అధికారులను వార్డు సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు



# రాజేంద్రనగర్ సర్కిల్లో నీటి ఎద్దడి

**నీటి సమస్యపై పాదయాత్ర చేపట్టనున్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నేతృత్వంలో నీటి సమస్య పరిష్కారం కోసం హైదర్ షాకోట్ డివిజన్,బండ్లగూడ డివిజన్, కిస్మత్పూర్ డివిజన్లో నీటి కష్టాలను తెలుసుకునేందుకు ప్రజల వద్దకు ఈనెల 15వ తారీకు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ అధ్యక్షతన బి ఆర్ ఎస్ నాయకులు ప్రేమ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గంగాని రవికుమార్, తలారి పాండు, నవీన్ ముదిరాజ్, రాజేష్, తదితర సీనియర్ నాయకులు కరపత్రం వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న నీటి ఎద్దడి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనంన్నారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం, జలమండలి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి ఇంట్లో నీటి కోసం ఆందోళన నెలకొంది. డ్రమ్ములు, బిందెలు పట్టుకుని గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని, వారానికి ఒకసారి, పది రోజులకు ఒకసారి కూడా నీళ్లు సరిగా అందని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల ప్రాథమిక సమస్యలనే పట్టించుకోవడం లేదన్నారు. హామీలు ఇవ్వడంలో ఒకలా, పాలనలో మరోలా వ్యవహరిస్తూ ప్రజలను మోసం చేస్తోంది అని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ప్రజలు పడిన నీటి కష్టాలు మళ్లీ కనిపించడం చాలా బాధాకరన్నారు. ఎన్నో సంవత్సరాల పోరాటం తర్వాత సాధించిన తెలంగాణలో మళ్లీ ఇలాంటి పరిస్థితులు రావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో భారీ ప్రణాళికలు అమలు చేశారన్నారు. తెలంగాణను నీటి సమస్యల నుంచి బయటపడేసేలా ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టారన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా పాలన సాగిందని అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థలను కొనసాగించడంలో కూడా విఫలమైందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి, కేవలం రాజకీయ ప్రతీకారాలు, ప్రచారాలకే పరిమితం అయిందని అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్లో నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రోజు విడిచి రోజు నీళ్లు సరఫరా అయ్యేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. జలమండలి అధికారులపై బాధ్యత నిర్ధారించాలన్నారు. ప్రజల సహనాన్ని ప్రభుత్వం పరీక్షించవద్దన్నారు. వెంటనే సమస్య పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపడతామని ఈ వేదికగా హెచ్చరిస్తున్నాం అని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల కోసం పనిచేయలేని ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు కోల్పోతుందని నాగరాజ్ అన్నారు. ఈ నెల 15వ తారీఖున చేపట్టబోయే పాదయాత్రను ప్రజలందరూ పాల్గొనాలని, నీటి సమస్యపై గొంతెత్తి చాటాలని నీటి పరిష్కారం కోసం అందరూ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మిల్లులకు చేరిన ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**

**మందమర్రి, మే 6 (క్రైమ్ మిర్రర్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు సూచించారు. బుధవారం మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లును సందర్శించి మిల్లర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు దిగుమతి చేసుకోవాలని, రోజుకు కనీసం 10 లారీల ధాన్యం దిగుమతి చేయాలని ఆదేశించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. అనంతరం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ముందుగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.



కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రైతుల వివరాలను సిస్టంలో నమోదు చేసి ఆధార్ ద్వారా గుర్తింపు నిర్ధారించాలని, భూమి విస్తీర్ణం మరియు దిగుబడి వివరాలను సరిచూడాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదీ కాదీ పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# డీజీపీకి బొకే అందేస్తున్న ఓయూ స్టూడెంట్ నాయకులు

**నూతన డీజీపీని కలిసిన ఓయూ స్టూడెంట్ నాయకుడు: జి యుగంధర్.**

**మే 06, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను ఓయూ స్టూడెంట్ లీడర్ జి యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖను సామర్థ్యవంతంగా ముందుకు నడిపించాలని కోరారు. ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అం దించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పోలీసుల సహకారం అవసరమని క్యాంపస్ లల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు . నూతన డిజిపి సీవీ ఆనంద్ నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ స్టూడెంట్ నాయకులు రమేష్, వెంకట్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో దారుణం.. నడిరోడ్డుపై భార్యను కత్తితో పొడిచి చంపిన భర్త



**కోదాడ మే 06 క్రైమ్ మిర్రర్:** కోదాడ బస్టాండ్ వద్ద జగ్గయ్యపేట ఆటో స్టాండ్ వద్ద అందరూ చూస్తుండగానే భార్య శిరీషను కత్తితో పొడిచి చంపిన భర్త మణిదీప్. కత్తిపోట్లకు గురైన శిరీష అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన వైనం ఏపీలోని కృష్ణా జిల్లా జగ్గయ్యపేటకు చెందిన దంపతులుగా గుర్తింపు. భార్యాభర్తల మధ్య గొడవలే ఈ హత్యకు దారితీసినట్లు ప్రాథమిక సమాచారం. నిందితుడు మణిదీప్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం. రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో హత్య జరగడంతో స్థానికులును భయాందోళనలకు గురిచేస్తుంది

# ఈ నెల 12 న టీజేఎస్ పార్టీ ప్లీనరీని విజయవంతం చేయండి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఈనెల 12 న జరగనున్న తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బోనకల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సర్దార్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జింగిపల్లి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నాటి కెసిఆర్ నాయకత్వం కొత్త రాష్ట్రానికి ఉద్యమ ఆకాంక్షల వెలుగులో కొత్త అభివృద్ధి నమూనాను రూపొందించి ఆర్థిక రాజకీయ సామాజిక సమన్వయం దిశగా ముందుకు సాగకపోగా సీమాంధ్ర పాలన విధానాన్ని కొనసాగిస్తూ కాంట్రాక్టులు కమిషన్లు నోట్లు ఓట్లు సీట్లు, కేంద్రంగా పాల సాగింది. రాష్ట్ర రాజకీయాలను డబ్బు అధికారం చుట్టూ తిరిగేలా మార్చారు. ఈ పరిస్థితుల్లో మారాల్సింది కేవలం పాలకులు మాత్రమే కాదు రాజకీయ విధానాలు మరియు పాలన పద్ధతులేని గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకత్వం ప్రజాస్వామ్య రాజకీయాల అవసరాన్ని భావిస్తూ ఎన్నికలను ఆర్థిక బల ప్రదర్శనగా కాకుండా రాజ్యాంగ విలువలను నిలబెట్టే ప్రక్రియ గా మార్చాలనే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమ రథసారథి ఆశ్చర్య కోదండరాం నాయకత్వంలో 29 ఏప్రిల్ 2018 న తెలంగాణ జన సమితి ఆవిర్భవించింది పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల పక్షాన నిలబడుతూ ఆదివాసులకు ఉద్యమకారులకు నిరాశ్రయులైన పేదల పక్షాల జన సమితి పోరాటం చేసింది. అందులో భాగంగా ఈ ప్రయాణం ముందుకు సాగే విధంగా తెలంగాణ జన సమితి పార్టీ భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12 న హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని జలవిహార్ లో నాలుగో రాష్ట్ర ప్లీనరీ జరగనుంది ఈ ప్లీనరీని విజయవంతం చేయాల్సిందిగా సంఘాలను ఉద్యమకారులను మేధావులను కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయకులు దేవేళ్ళ నాగేశ్వరరావు వికలాంగుల సంఘం మండల నాయకులు మరియు కార్మిక నాయకులు ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు మేధావులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ధరలు అదుపు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం

**పెరిగే ధరలకు హద్దు లేదు ఏలే పాలకులకు సిగ్గు లేదు**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు**

**గండిపేట(క్రైం మిర్రర్):** పెరిగే ధరలకు హద్దే లేదు ఏలే పాలకులకు సిగ్గులేదు, ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు అన్నారు. సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని, కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు . కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్, డీజిల్, వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, నాయకులు గిలక రాజు, శ్రీను, అనిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్గా జక్కని అనిత నియామకం



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్గా జక్కని అనిత నియామితులైయ్యారు. పద్మశాలి సమాజానికి చెందిన ఆమె 2009 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు. ఈ నియామకానికి సంబంధించి జక్కని అనిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్గౌడ్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మీనాక్షి నటరాజన్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి, ముఖ్యంగా పద్మశాలి హ్యాండ్లూమ్ సంక్షేమానికి కృషి చేస్తానని, సంప్రదాయ వృత్తిని ఆధునిక మార్కెట్కు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా పోషకాహార పంపిణీ

**వేసవి జాగ్రత్తలపై తల్లులకు అవగాహన.**

**పాల్గొన్న సిడిపిఓ జయప్రద, కౌన్సిలర్ బొల్లరపు స్వప్న అమీనాబాద్...!**



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు గాంధీనగర్ మరియు అమీనాబాద్ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 14వ వార్డు కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్ అధ్యక్షతన, సిడిపిఓ (జణూూ) జయప్రద పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ?వేసవి సెలవుల దృష్ట్యా లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా, 25 రోజులకు సరిపడా రేషన్ను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్ మరియు మురుకులను అందజేశారు. అంతకుముందు, కేంద్రానికి వచ్చిన చిన్నారులకు ఎత్తు, బరువులు తీసి వారి ఎదుగుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జయప్రద మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తల్లులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ?పిల్లలకు ఎక్కువసార్లు మంచి నీరు తాగించాలి. ?కొబ్బరి నీళ్లు, ఇతర పానీయాలు ఇస్తూ శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవాలి. ?ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి. ?ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, హరిప్రియ, ఆశా కార్యకర్త సునీతతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణులు, బాలింతలు మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# యుద్ధం పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న బిజెపి ప్రభుత్వం

## సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు

**గండిపేట(క్రైం మిర్రర్):** పెట్రోల్, డీజిల్ కొరత గ్యాస్ అధిక ధరలను నిరసిస్తూ రాజేంద్రనగర్ మండల కేంద్రంలో బుద్వేల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగరావు, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పంటల కోత సమయంలో డీజిల్ లేకపోవడం రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుందన్నారు . కొరత లేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలను 993 రూపాయలు పెంచడంతో అది కాస్త 3100 కు చేరిందని అలాగే డీజిల్, పెట్రోల్ మీద లీటరుకు 5 రూపాయలు, గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ ధరపై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించాయని వీటిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే ప్రమాదం ఉన్నందున ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి తిప్పుకొట్టాలన్నారు. అమెరికా సామ్రాజ్య వాద విధానాలను మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం, యుద్ధం కంటే ముందు బ్యారెల్ ముడి చమురు ధర 72 డాలర్లు ఉంటే ఇప్పుడు 126 డాలర్లకు చేరుకుందని వారు గుర్తు చేశారు. తాజాగా




కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరల వల్ల హోటల్లు రెస్టారెంట్లు చిన్న ,పెద్ద ఆహార వ్యాపారాల మీద ఇప్పటికే భారం పడిందని పెట్రోల్ డీజిల్ ధరలు సైతం పెరిగితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై మరింత అధిక భారం పడుతుందన్నారు. అమెరికా, ఇరాన్ యుద్ధం వల్ల భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని చమురు గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు పెట్రోల్ ,డీజిల్ బంకుల వద్ద ఎందుకు ప్రజలు బార్లు తీరుతున్నారని దానికి ప్రభుత్వం ఇచ్చే సమాధానానికి వాస్తవానికి పొంతన లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యవర్గ ఎం ఏ. రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయం కార్యదర్శి జి. సత్యం, భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు మునేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా, మండల కౌన్సిల్ సభ్యులు, శాఖ కార్యదర్శులు సి హెచ్ నర్సిరెడ్డి, జే సదానంద గౌడ్, పాండు, సాబీర్, పుష్ప, శాంతమ్మ, కె వాణి, శ్రీరాములు, రేష్మ, వెంకట్రావు, కె నాగార్జునచారి, అఖిల, భారత యువజన సమైక్య నాయకులు రాణి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థలో అత్యాధునిక స్పీడ్ బ్రీడింగ్ సదుపాయం ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసీఏఆర్) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్(ఐసిఏఆర్--ఐఐఓఆర్), నూనెగింజల రంగంలో జాతీయ స్థాయి పరిశోధన, అభివృద్ధిలో అగ్రగామిగా ఉంది. ఈ సంస్థ పొద్దుతిరుగుడు, కుసుమ, ఆముదం, నువ్వులు, అవిసె, సైజర్ వంటి కీలకమైన ప్రత్యేక నూనెగింజల పంటలపై దృష్టిసారిస్తుంది. అధిక దిగుబడినిచ్చే రకాల అభివృద్ధి, అధునాతన పంట ఉత్పత్తి, రక్షణ సాంకేతికతలు, పటిష్టమైన ప్రచార కార్యక్రమాల ద్వారా, ఉత్పాదకతను పెంచడానికి, రైతుల లాభదాయకతను మెరుగుపరచడానికి ఐసిఏఆర్--ఐఐఓఆర్ కృషి చేస్తుందన్నారు. సాంప్రదాయ ప్రజనన పద్ధతులను ఉపయోగించి చేసిన నిరంతర ప్రయత్నాలు స్థిరమైన పురోగతికి దారితీసినప్పటికి ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియల వల్ల తదుపరి పురోగతికి ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. వేగవంతమైన ఆవిష్కరణల ఆవశ్యకతను గుర్తించి, నూనెగింజల పంటలలో ప్రజనన కార్యక్రమాలను బలోపేతం చేయడానికి ఆధునాతన పరిశోధన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐసిఏఆర్--ఐఐఓఆర్, ఐసీఐసీఐ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రాప్ సైన్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డి.కె.యాదవ, ఐసిఏఆర్--ఐఐవోఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.మాథుర్, ఐసిఏఆర్--ఎన్ఏఏఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ గోపాల్‌సింగ్, ఐసిఏఆర్--ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందర్, డాక్టర్ తారా సత్యవతి, నువ్వులు, నైజర్ పంటల పీసీలు, హైదరాబాద్‌లోని ఐసిఏఆర్ ప్రాంతీయ కేంద్రాలకు చెందిన డైరెక్టర్లు హాజరైయ్యారు. ఈ గ్రాండ్ ప్రారంభ కార్యక్రమంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ బి.కె.వెంకటేష్, ఐసిఐసిఐ బ్యాంక్ రీజనల్ హెడ్ సతీష్ తుంగ, ఎపి అండ్ టిజి జోనల్ హెడ్ ఆసిఫ్ ఇక్బాల్, ప్రాజెక్టు మేనేజర్ శిరీష, దేవ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

### జిల్లావ్యాప్త చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఎస్పి



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 06:** గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. బుధవారం ఆయన పలు చెక్‌పోస్టులను అకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... చెక్‌పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలు, అనుమానాస్పద మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టప్రకారం కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజలు గోవుల అక్రమ రవాణా గురించి ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరమని ఎస్పీ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కోసనం రాకేష్ రెడ్డి



**చౌటుప్పల్, మే 6,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం,లింగారెడ్డిగూడెం గ్రామంలో ఒకటవ వార్డ్ కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి బుధవారం బోదుల కౌసల్య నరసింహకి మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఒకటవ వార్డ్ అధ్యక్షుడు సురకంటి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి యాదయ్య,బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆరుట్ల యాదయ్య,హౌసింగ్ ఏఈ కళ్యాణి,వార్డు ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా

### అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ లు...
### జిల్లా వ్యాప్తంగా 7 చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృత తనిఖీలు
### అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటాం
### సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా



**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట :** పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచినదని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ అన్నారు.జిల్లా వ్యాప్తంగా 7 చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తునట్లు తెలిపినారు.మోతే పోలీస్ స్టేషన్ పరిధి మామిళ్లగూడెం టోల్గేట్ వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించి వాహనాల తనిఖీలను పరిశీలించారు. చెక్ పోస్ట్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో ఏడు అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు కదలికలపై పూర్తిస్థాయి నిగా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిగా ఉంచి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెక్ పోస్ట్ నందు పోలీస్ సిబ్బంది 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్సై అజయ్ కుమార్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

# మొక్కజొన్న ధాన్యం ఎగుమతులపై కలెక్టర్ కు వినతి

### సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గువ్వలగూడం గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కలెక్టర్కు విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొక్కజొన్న, ధాన్యం ఎగుమతుల్లో నెలకొన్న సమస్యలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి నిల్వ ఉన్న బస్తాలు సైతం తడిచి పోవడంతో రైతులకు తీరని నష్టం వాటిలిందన్నారు. వందల సంఖ్యలో ధాన్యం, మొక్కజొన్న రాశులు తడిసి ముద్దోవడంతోపాటు వరద నీటిలో కొట్టుకొని పోయాయన్నారు. కొనుగోలు కేంద్రాలలో



ప్రభుత్వం సంబంధిత అధికారులు రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్న ధాన్యాన్ని తరలించి 15 నుండి 20 రోజులు గడుస్తున్నా సకాలంలో కాంటాలు వేయకపోవడం, వేసిన వాటిని కూడా రవాణా చేయకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. స్పందించిన కలెక్టర్ బోదులబండ గ్రామంలో జరిగిన ప్రజాదర్బార్లో మీరిచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చామని సాధ్యమైనంత తొందరలోనే సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. కలెక్టర్కు వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన RTO ఆఫీస్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య

**కోదాడ మే 06 క్రైమ్ మిర్రర్ :** మండల పరిధిలోనీ గుడిబండ గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ===ూ ఆఫీస్ అధికారుల ఆహ్వానం మేరకు నూతన ===ూ ఆఫీస్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న మన గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య , కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వర ప్రసాద్ రెడ్డి, వారు మాట్లాడుతూ“గౌరవనీయులైన ముఖ్య అతిథులు, అధికారులు, మరియు నా గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక వందనాలు.మన ప్రాంతానికి ఈ రోజు ఎంతో ముఖ్యమైన రోజు. మన దగ్గరలోనే ===ూ ఆఫీస్ ప్రారంభం కావడం వల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయి.ఇప్పటి వరకు చిన్న చిన్న పనుల కోసం కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం తగ్గిపోతుంది. ఇది మన ప్రాంత అభివృద్ధికి పెద్ద అడుగు.ఈ ఆఫీస్ ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ప్రభుత్వానికి,ఉన్నతాధికారులకు నా తరఫున మరియు మా గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. మన ప్రజలందరూ ఈ ఆఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. అలాగే అధికారులు కూడా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ ఇర్ల జయసింహా రెడ్డి వార్డు మెంబెర్ లు ఖాజా గౌడ్ గారు, సక్రు , రమాదేవి ,ప్రేమ్ చందు గారు, సీఎం శ్రీను , మాదాసి నాగరాజు ,కరుణాకర్ పవన్ ,రాందాస్ , బాబు , జోసెఫ్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.